క్లుప్తంగా

శివాలయ అభివృద్ధికి విరాళం

మరికల్: ఎక్లాస్‌పూర్ శివాలయం అభివృద్ధి కోసం సర్వ సింగిల్ విండో అధ్యక్షులు బంగ్ల లక్ష్మీకాంత్‌రెడ్డి శుక్రవారం రూ. 50 వేలను నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మమ్మ, చింతలయ్య, మల్లేష్, బుచ్చన్న, సుదర్శన్‌రెడ్డి, రాయప్ప, మాధవ రెడ్డి, ఆంజనేయులు, అనంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మైలురాయిని ఢీకొట్టిన ద్విచక్రవాహనం

ఊట్కూర్: మండలంలోని ఓబ్లాపూర్ గ్రామ సమీపంలో రోడ్డు పక్కన మైలురాయికి ద్విచక్రవాహనంతో ఢీకొని యువకుడు తీవ్రగాయపడ్డ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కొల్లూర్ గ్రామానికి చెందిన ఎద్దుల రవి నారాయణపేట నుంచి రాత్రి ద్విచక్రవాహనం పై గ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డు పక్కన మైలురాయిని ఢీ కొట్టాడు. అతడికి తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు గమనించి 108కు సమాచారం అందిచారు. నారాయణపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ రాములు తెలిపారు.

పెళ్లి ఇష్టంలేక ఇంట్లోంచి వెళ్లిపోయిన యువతి!

ఊట్కూర్: మండలంలోని తిమ్మారెడ్డిపల్లి తాండలో ఓ యువతి (21) అదృశ్య మైన ఘటన చోటుచేసుకుంది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రాములు తెలిపారు. వారి కథనం మేరకు 3 నెలల క్రితం మందిపల్లి తాండకు చెందిన ఓ యువకునితో సదరు యువతికి పెళ్ళి నిశ్చయమైంది. కాగా బుధవారం రాత్రి సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో కుటుంబ సభ్యులు ఉండగా యువతి ఎవరికి చెప్పకుండా ఇంటి నుంచి వెళ్ళిపోయింది. ఈ విషయమై ఆమె సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా పెళ్లి ఇష్టం లేక యువతి ఇంటి నుంచి వెళ్ళి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

బహుమతుల ప్రదానం

మక్తల్: వల్లాభా పురం శ్రీదత్తత్రేయస్వామి జాతర సందర్భంగా సందెపురాళ్ల పోటీల్లో గెలుపొందిన వారికి మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ సర్పంచ్ దత్తు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఎంపీపీ వనజ, నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిందితుడిపై చర్య తీసుకోవాలి

మాగనూర్: మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఈ నెల 12న మాగనూర్ గ్రామానికి చెందిన నబీసాబ్ రోడ్డు దాటుతుండగా ఒక ద్విచక్రవాహనదారుడు అతివేగంగా వచ్చి ఢీకొట్టాడని అతడిపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబసభ్యులు కోరారు. ప్రమాదంలో తన భర్తకు కాలు, భుజం భాగంలో గాయలయ్యాయని నబీసాబ్ భార్య ఉస్సేన్ బీ తెలిపారు. వెంటనే రాయచూర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించామన్నారు. వాహనదారుడు మక్తల్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన చిరంజీవిగా గుర్తించామని అట్టి వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కాగా విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేందర్ తెలిపారు.

టీబీ రోగులకు అండగా వర్కటం

ఆత్మకూర్: పౌష్టికాహారం లోపంతో ఇబ్బందులు పడుతున్న 22 మంది టీబీ రోగులకు వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి రూ. 1.50లక్షలతో పౌష్టికాహారం అందించి అండగా నిలిచారు. శుక్రవారం స్థానిక క్లస్టర్ ప్రభుత్వాస్పత్రిలో వైద్యాధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ టీబీ వ్యాధి పౌష్టికాహారం లోపంతో, ఇతర వ్యసనాల కారణంగా వ్యాపిస్తుందన్నారు. వీజేఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి 22 మంది టీబీ రోగులకు రూ.1.50లక్షలతో ఆరు నెలలకు సరిపడా పౌష్టికాహారం అందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వాస్పత్రిలో ఇచ్చే మందులతో పాటు పౌష్టికాహారం అందిస్తే రోగులు త్వరగా కోలుకుంటారన్నారు. అనంతరం టీబీ రోగులతో కలసి కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అలాగే ఆరేపల్లి గ్రామంలో గ్రామస్తుల మధ్య కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు నిస్సార్‌అహ్మద్, హెల్త్‌సూపర్‌వైజర్లు సురేందర్‌గౌడ్, సామ్రాజ్యలక్ష్మి, సావిత్రి, జాహాంగీర్, ఏఎన్‌ఎంలు రాజమణి, వరలక్ష్మి, నాగలక్ష్మి, అనిత, నిర్మల, శోభ తదితరులు ఉన్నారు.



ఆలయాలు ముస్తాబు



మల్లికార్జునస్వామి ఆలయం



విద్యుత్ కాంతులతో ఉమామహేశ్వర ఆలయం



మక్తల్‌లో వెలసిన మల్లికార్జునస్వామి



తిమ్మన బావి శివాంజనేయ స్వామి ఆలయం

మక్తల్: పట్టణంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం శివరాత్రి వేడుకలకు సిద్ధమైంది. శనివారం నుంచి ఉత్సవాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణానది నుంచి పవిత్ర జలాలు తీసుకువచ్చి స్వామివారికి అభిషేకం చేయనున్నారు. 18న మహారుద్రాభిషేకం ఉంటుందని ఆలయ పూజారి తిప్పయ్యస్వామి తెలిపారు. అదేవిధంగా కల్యాణోత్సవం, తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఉమామహేశ్వర ఆలయంలో..

మక్తల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని అజాద్‌నగర్‌లో శ్రీ ఉమామహేశ్వరుల ఆలయంలో విద్యుత్ కాంతులతో అలంకరణ చేశారు. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు మహరుద్రాభిషేకం, రాత్రి 9గంటలకు ఉమామహేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. ఈమేరకు ఆలయ పూజారీ సిద్ధరామయ్య తెలిపారు. అర్ధరాత్రి 11గంటలకు జాగరణ కార్యక్రమం లింగోద్భవ అభిషేకం ఉంటుందన్నారు.

కోస్గి: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలను నిర్వహకులు ముస్తాబు చేశారు. పట్టణంలోని నీలకంఠ ఆలయం, శంభుని గుడి, మల్లికార్జున స్వామి ఆలయం, శ్రీలక్ష్మీ వేంకటేశ్వర శివసాయి అయ్యప్ప ఆలయాల ప్రాంగాణంలోని ఇంద్రనీలేశ్వరాలయం, ముక్తిపాడ్ పరిధిలోని పార్వతీశ్వరాలయంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. పట్టణ శివారులోని తిమ్మనబావి శివాంజనేయస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలను ఏటా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.

'సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం'

నారాయణపేట టౌన్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని నాయకులు అన్నారు. మోడల్ స్కూల్‌కు సంబంధించిన టీఎస్‌ఎంటీఏ జిల్లా అధ్యక్షుడు వీరేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ తదితరులు డైరీ, కరప్రతాలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతం కృషి చేస్తామన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు వెంకటకృష్ణరెడ్డి, నరేష్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.జనార్దన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



డైరీ, కరపత్రాలను అందిస్తున్న నాయకులు

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



గుండుమాల్‌లో స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మక్తల్: మండలంలోని అనుగొండ గ్రామంలో శుక్రవారం ఎంపీపీఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారు. ఎంఈఓగా మంజునాథ్, హెచ్‌ఎంగా హరిమోహన్, ఉపాధ్యాయులుగా కీర్తన, శివప్రసాద్, అరుణ, అఖిల్, రాజు, శివమోహన్, ఆకాష్, అభిలాష్, నరేంద్ర, బస్వరాజ్‌లు బాధ్యతలు చేపట్టారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు భోధించారు. హెచ్‌ఎంగా అనూష, డీఈఓగా అనిల్ కుమార్, కలెక్టర్‌గా స్వప్న వ్యవహరించారు. మరో 33 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అంబిబాయి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

దామరగిద్ద: కాన్‌కుర్తి జెడ్పీఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం విశ్వనాథ్ సమక్షంలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు ఎస్ విశ్వనాథ్, సునీత, సంతోష్, పీఈటీ వెంకటప్ప, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.



అనుగొండలో..



కాన్‌కుర్తి పాఠశాలలో

గోవా మద్యం పట్టివేత

కృష్ణా: మండల సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులో శుక్రవారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో గోవా నుంచి అక్రమంగా తీసుకువస్తున్న 10 బాటిల్స్ మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ ఎస్‌ఐ జయరాం నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజు వాహనాలను తనిఖీ చేస్తున్నామన్నారు. అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో కానిస్టేబుల్ హర్షవర్ధన్‌గౌడ్ తదితరులు తనిఖీలో పాల్గొన్నారు.

రేపు శోభాయాత్ర

నారాయణపేట టౌన్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ 393వ జయంతి పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్, హిందూవాహిని వారి సహకారంతో శోభాయాత్రం చేపట్టనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు శ్రీ రామ్ ఛత్రపతి సేన గాంధీనగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక బారంబావి శివాలయం నుంచి గణేష్ మార్గ్ గుండా ఆంజనేయ స్వామి దేవాలయం వరకు కార్యక్రమం ఉంటుందని ఆ సంఘం సభ్యులు పేర్కొన్నారు. హిందూ బంధువులు, పుర ప్రముఖులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సబ్సిడీ విడుదల చేయండి

కృష్ణా: చేపల చెరువుల ఏర్పాటుకు సంబంధించిన సబ్సిడీలు వెంటనే విడుదల చేయాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అమర్‌కుమార్ దీక్షిత్ శుక్రవారం అన్నారు. మండలంలోని హిందుపూర్ గ్రామ శివారులో గత సంవత్సరం 7గురు రైతులు చేపల చెరువులు ఏర్పాటు చేసుకునేందుకు అప్పటి మత్స్యశాఖ అధికారులు అనుమతులు ఇచ్చారని, సబ్సిడీ నిధులను అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మత్స్యశాఖ అధికారులకు నిధులను విడుదల చేయాలని కోరుతూ వినతి పత్రంను అందించినట్లు వారు తెలిపారు.

'కంటి వెలుగు' విద్యా సంస్థల్లో నిర్వహించాలి

నారాయణపేట టౌన్ : ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విద్యా సంస్థలల్లో నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట ఉపాధ్యాక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సిబ్బందికి శుక్రవారం వినతిపత్రం అందించారు. ప్రతి పాఠశాలలోనూ కార్యక్రమం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గణేష్, గోవింద్ పాల్గొన్నారు.

సైబర్‌మోసాలపై అవగాహన ర్యాలీ

మరికల్: సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలపై శుక్రవారం మరికల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. మరికల్‌లోని ప్రధాన విధుల గుండా ర్యాలీ చేపట్టారు. ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు విద్యార్థులతో అవగాహన కల్పించామని ఎస్‌ఐ అశోక్‌బాబు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

పశువుల ఆస్పత్రిలో తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న పశువైద్య అధికారి

ఊట్కూర్: మండలంలోని చిన్నపొర్ల పశువుల ఆస్పత్రిని శుక్రవారం జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ కుమార్ తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు. మందుల స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. డాక్టర్ మహాదేవ్, వీఏ శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా శివపార్వతుల కల్యాణం



ఊరేగింపులో పాల్గొన్న మాలాధారులు



కల్యాణం నిర్వహిస్తున్న భక్తులు

కోస్గి: పట్టణంలోని తిమ్మన బావి శివాంజనేయ స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శివమాలధారణ చేసిన భక్తులు రుద్రాక్షాల మఠం అమరలింగ స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తెల్లవారు జాము నుంచి గణపతి పూజ, గౌరి పూజ, స్వస్తి శివ పుణ్యాహవాచనము, ఆలయ శుద్ధి, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, నంద్యాది ప్రమధగణ పూజ, అంకురార్పణం నిర్వహించారు. మధ్యాహ్నం మహామంగళ హారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. ఉత్సవమూర్తులకు అభిషేకం చేసి వీరభద్ర స్వామి దేవాలయం నుంచి తిమ్మన బావి శివాంజనేయ స్వామి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. దేవతామూర్తులుగా అలంకరణ చేసుకున్న శివభక్తుల ఆటపాటల మధ్య ఉత్సవమూర్తుల ఊరేగింపు కనుల పండువగా జరిగింది. ఇందులో గురుస్వాములు డీటీఎస్ రాము, తెలుగు నరేష్, కొడిగంటి హరి, మాసుల రాధా, హస్నాబాద్ అంజి, మల్లేష్, వెంకటయ్యతోపాటు పలువురు శివభక్తులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : శివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణంలో శనివారం శివపార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. పరిమాళపురంలో వెలసిన శ్రీలక్ష్మీ గణపతి ఉమామహేశ్వర దేవాలయ ప్రాంగణంలో మహాగణపతి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహా సభ్యులు తెలిపారు. కావున భక్తులకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు.

కట్టెల పొయ్యే గతి



చర్లపల్లి పాఠశాలలో కట్టెల పొయ్యిపై వంట చేస్తున్న కార్మికురాలు

- ఇప్పటివరకు అందని సబ్సిడీ సిలిండర్లు
- ప్రత్యేక వంట గదులూ కరువు
- వంట ఎజెన్సీలకు తప్పని అవస్థలు

సబ్సిడీ సిలిండర్లు అందించాలి

ప్రభుత్వం వంట ఎజెన్సీలకు ఇస్తామన్న సబ్సిడీ సిలిండర్లు ఇప్పటి వరకు అందించడం లేదు. దీంతో కట్టెల పొయ్యిపైనే వంటలు చేయాల్సి వస్తోంది. ఫలితంగా పొగ విద్యార్థులు, వంట చేయలేక మేము ఇబ్బందులు పడుతున్నాం. పైగా కట్టెలు కూడ లభించడం లేదు. అదేవిధంగా వంటచేయడానికి ప్రత్యేక గదులు లేవు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

– కుర్వ అంజమ్మ, ధన్వాడ ఉన్నత పాఠశాల నిర్వాహకురాలు

ధన్వాడ: సర్కారు బడుల్లో మధ్యాహ్న భోజన కార్మికులు కట్టెల పొయ్యిలతో అవస్థలు పడుతున్నారు. వారికి వంట చేసేందుకు సబ్సిడీపై గ్యాస్‌ను అందిస్తామని ప్రకటించి, పథకాన్ని ప్రవేశ పెట్టిన ప్రభుత్వం నేటి వరకు సంబంధిత సిలిండర్లను అందించలేదు. దీంతో కట్టెలపొయ్యిపై వంట చేసేందుకు కార్మికులు, దాంతో వస్తున్న పొగ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పర్యావరణం రోజు రోజుకు క్షీణిస్తున్న ప్రస్తుత తరుణంలో అధికారుల హెచ్చరిక నేపథ్యంలో కట్టెలు కొట్టడం తగ్గిందని, రైతులు కూడా తమ పొలాల్లో ఉన్న చెట్లు వంట చెరుకు కోసం అమ్మడం లేదని పలువురు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో కట్టెల లభ్యత తగ్గిందని చెబుతున్నారు. క్వింటాల్ కట్టెలు రూ. 700 నుంచి రూ. 900 వరకు ధర పలుకుతోందని చాలా సమస్యగా మారిందని చెబుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న డబ్బులతో కట్టెలు, వంట సామగ్రి కొనలేని పరిస్థితి నెలకొందని, గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎజెన్సీల వారు మధ్యాహ్న భోజనం వండడానికి ఇప్పటికీ పలు పాఠశాలల్లో ప్రత్యేక గదులు ఏర్పాటు చేయలేదు. దీంతో పాఠశాల ఆవరణలో ఆరుబయటే వంటలు చేస్తున్నారు.

అంతే కాకుండా కట్టెల పొయ్యి వినియోగిస్తుండడంతో పొగ వస్తోంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. తరగతిగది తలుపులు మూసివేసి విద్యార్థులకు పాఠాలు బోధించే పరిస్థితి నెలకొంటోందని అంటున్నారు. సమస్యలపై ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం ఉండడం లేదని ఇప్పటికైనా ప్రత్యేక గదులు ఏర్పాటు చేయాలని, కట్టెల పొయ్యి బాధలు తప్పించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు.

మట్టి తరలింపుపై ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న ఇరిగేషన్ వర్క్ ఇన్ స్పెక్టర్ మహ్మద్‌గౌస్

మాగనూర్: అక్రమంగా మట్టి(మొరం) తరలిస్తే చర్యలు తప్పవని ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్‌గౌస్ అన్నారు. మండల పరిధిలోని నేరడగం గ్రామ సమీపంలో సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ భవిష్యత్తు అవసరాల కోసం గ్రామానికి చెందిన కొందరు వ్యవసాయ పొలాల్లో మొరంను నిల్వ చేసినట్లు వివరించారు. ఇదే అదనుగా చేసుకుని కొందరు మొరం అక్రమంగా తరలిస్తూ వ్యాపారం జోరుగా సాగిస్తున్నారని ఆయన అన్నారు. నిత్యం పదుల సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్లతో తరలిస్తున్నారని, రిజర్వాయర్‌కు ఏదైనా ప్రమాదం సంభవిస్తే అత్యవసర పరిస్థితిలో మొరం లభించక ఇబ్బంది పడాల్సి వస్తుందని తలిపారు. మట్టి తరలింపు చేపడితే చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అదే విధంగా అక్రమంగా తరలిస్తున్న వారిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం



ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు



మరికల్‌లో..



మక్తల్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

నారాయణపేట టౌన్ : మండలంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ మండల బీఆర్‌ఎస్ అధ్యక్షులు వేపూరి రాములు, కోట్ల జగన్మోహన్‌రెడ్డి, సాయిరెడ్డి పాల్గొన్నారు.

నారాయణపేట: ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్న పిల్లల అనాథశ్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ కేక్ కటింగ్ చేయించి మిఠాయిలను పంపిణీ చేశారు. అన్నదానానికి రూ. 4 వేలు అందజేశారు. కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మక్తల్: నియోజకవర్గంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వనజమ్మ, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తదితరులు కేక్‌కట్ చేశారు. తెలంగాణ అభివృద్ధే కేసీఆర్ లక్ష్యమన్నారు. రాష్ట ట్రేడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్ప, మార్కెట్ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, పాల్గొన్నారు.

కోస్గి: ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, పాల్గొన్నారు.

మద్దూరు: ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండల బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకొన్నారు. పార్టీ మండల అధ్యక్షులు తిరుపతయ్య, జెడ్పీవైస్ చైర్ పర్సన్ సురేఖ, రవి, తిరుపతయ్య, పాల్గొన్నారు.



కేక్ కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

మాగనూర్: మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను జెడ్పీటీసీ వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి రాఘవేంద్ర రెడ్డి, సిబ్బంది శ్వేత, అజయ్ పాల్గొన్నారు.

ఊట్కూర్: మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వర్కటం జగన్నాథ్‌రెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.